GDC, ETURNAGARAM, MULUGU (Dist)

# DPT OF TELUGU.

## 2021-22

Dt:

Department of Telugu, GDC, Eturnagaram has conducted a student study project (JIGNASA) by the instructions of Commissioner of Collegicte Education, Hyderabad Telangana State on the title "ఆధునిక సాంకేతికత – [illegible] స్వయం సహాయక కేంద్ర మహిళల [illegible]".

Supervised by -

Submitted Studuts:

1) K. Navya MPC I
2) Md. Vasipa Thabassum - MPC I
3) V. Durga Devi - MPC I
4) G. Amuly - MPC I
5) Ch. Swapna - BZC - I

PRINCIPAL
Government Degree College
ETURNAGARAM
Mulugu Dist-506165

Principal.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల-ఏటూర్‌నాగారం

## జిజ్ఞాస 2021-22

## విద్యార్థుల అధ్యయన ప్రాజెక్టు

## తెలుగు విభాగము

ప్రాజెక్టు అంశం:

**‘తెలుగు సాహిత్య అధ్యయనం ద్వారా సృజనాత్మకత మరియు వ్యక్తిత్వ వికాసాభివృద్ధి’.**

పాల్గొన్న విద్యార్థులు.

| | |
|---|---|
| 1. కె.నవ్య. | యమ్.పి.సి.(ప్రథమ సంవత్సరం) |
| 2. యమ్.డి.వసిహ తబస్సుమ్. | యమ్.పి.సి.(ప్రథమ సంవత్సరం) |
| 3. వి.దుర్గాదేవి. | యమ్.పి.సి.(ప్రథమ సంవత్సరం) |
| 4. జి.అమూల్య. | యమ్.పి.సి.(ప్రథమ సంవత్సరం) |
| 5. చంద స్వప్న | బి.జడ్.సి. (ప్రథమ సంవత్సరం) |

పర్యవేక్షకుడు.

డా.బి.రాములు.

తెలుగు సహాయాచార్యులు.

ప్రిన్సిపాల్

PRINCIPAL
Government Degree College
ETURNAGARAM
Mulugu Dist-506165

విషయసూచిక.

1. తెలుగు సాహిత్యం-అధ్యయన ప్రయోజనం.
2. సృజనాత్మకత-అర్థవివరణ.
3. వ్యక్తిత్వ వికాసం-అర్థవివరణ.
4. వివిధ కవుల రచనలు-సృజనాత్మక శక్తి.
5. తెలుగు సాహిత్యం-అధ్యయనం-వ్యక్తిత్వ వికాసాభివృద్ధి.
6. అధ్యయనం ద్వారా గ్రహించిన విషయాలు.
7. ముగింపు.
8. ఉపయుక్త గ్రంథాలు.

డిగ్రీ స్థాయిలో తెలుగును ద్వితీయభాషగా చదువుతున్నప్పటికీ తెలుగు అధ్యాపకుల సూచనలతో మరికొంత లోతుగా అధ్యయనం చేస్తే సాహిత్య అధ్యయనం వలన కలిగే ప్రయోజనం తెలుస్తుంది. సాహిత్యం చదవటం వలన ఆనందంతో పాటుగా ఆయా కవుల ఊహాశక్తులు, మన ఆచార వ్యవహారాలు తెలుసుకోవచ్చును. వివిధ రకాలైన కథలు,పాత్ర చిత్రణల ద్వారా కవులు చెప్పినవి పరిశీలిస్తే పాఠకుల వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందింపజేసే అంశాలు చాలా వరకు గుర్తింపవచ్చును.మా తెలుగు అధ్యాపకులు వివిధ సందర్భాలలో చెప్పిన పద్యాల ప్రేరణతో మే మీ అంశాన్ని ఎన్నుకున్నాము.

**2. సృజనాత్మకత-అర్థ వివరణ.**

సృజన శబ్దానికి సృష్టి అని అర్థం.కవి చేసే సృష్టి అతని కావ్యం.ఆ కావ్య రచన గొప్పతనం ఆ కవి యొక్క ఊహాశక్తి మీద ఆధార పడి ఉంటుంది.

**3. వ్యక్తిత్వ వికాసం-అర్థ వివరణ.**

వ్యక్తిత్వం అంటే వ్యక్తికి ఉన్న విశిష్ట లక్షణం. వికాసం అంటే తెలివి,వృద్ధి అనే అర్థాలున్నాయి. తెలుగులో కవులు తమ రచనల ద్వారా అనేక నీతి పద్యాలు రచించి వ్యక్తిలోని విశిష్ట లక్షణాలను వికసించేటట్లు చేసి అతణ్ణి ఉన్నత స్థానంలో నిలపడానికి పాటుపడినారు.

**4. వివిధ కవుల రచనలు- సృజనాత్మకత.**

కవి తాను చెప్పాలనుకున్న విషయాన్ని ఇతర కవుల కంటే భిన్నంగా చెప్పడానికి ప్రయత్నిస్తాడని,అందుకోసం అతడు తన ఊహలకు ఏ విధంగా పదను పెడతాడోనన్న విషయాన్ని అనేక ఉదాహరణల ద్వారా గ్రహించవచ్చును.

శృంగార నైషధంలో దమయంతి వర్ణన సందర్భంలోని ఈ క్రింది పద్యం గమనించదగింది.

**రాజ బింబంబు నందు సారము హరించి**
**చేయ బోవు విధాత యా చెలువ మోము**
**నడిమి రంధ్రంబు నందు గానంగ వచ్చు**
**ఖనిఖ నీలిమ యది నిదర్శనము గాదె.**

చంద్రబింబంలోనిది మచ్చ కాదని,అది బెజ్జమని చెబుతూ దానికి కారణం బ్రహ్మదేవుడు దమయంతి ముఖాన్ని తయారుచేయడం కోసం చంద్రుడిలోని సారాన్ని గ్రహించినాడని,అందువ

ల్ల చంద్రబింబానికి రంధ్రం పడిందని,ఆ చంద్రబింబం ఆవలి వైపునున్న ఆకాశమే మచ్చ వలె కనిపిస్తుందని కవి ఊహచేశాడు.

'ఎలుకలు తమ కలుగ లోని కేనుగు నీడ్చెన్' ఇది ఒక సమస్య.ఎలుకలు ఏనుగును కలుగులోని కి ఈడ్చడం సాధ్యం కాని పని.దీని నొక కవి ఈ విధంగా పూరించినాడు.

**ఇలలో నిద్దరు రాజులు**

**మలయుచు చదరంగమాడి మాపటి వేళన్**

**బలమెత్తి కట్టమరచిన**

**ఎలుకలు తమ కలుగులోని కేనుగునీడ్చెన్.**

చదరంగంలో పావులుగా ఉపయోగింపబడిన ఏనుగును ఎలుకలు ఈడ్చుకెళ్ళినట్లుగా చెప్పినటువంటి  కవి  ఊహాశక్తిని గమనించవచ్చును.

కవి దేనిని వర్ణించదలుచుకుంటే దానినే గొప్పగా వర్ణించడం సాహిత్యంలో గమనించ వచ్చును.ఒక కవి నల్లి నీ విధంగా వర్ణించాడు.

**శివు డద్రిని శయనించుట**

**రవి చంద్రులు మింట నుంట రాజీవాక్షుం**

**డవిరళముగ శేషుని పై**

**పవలించుట నల్లి బాధ పడలేక సుమీ!**

ఇందులో శివుడు కైలాస పర్వతం పై,సూర్యచంద్రులు ఆకాశంలో,విష్ణువు ఆదిశేషుని పై నుండ టానికి 'నల్లి' కి భయపడటం అని ఊహించాడు కవి.

ఇటువంటి సృజనాత్మకతతో కూడిన పద్యాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతా యి.వీటి ప్రభావంతో విద్యార్థులు తమ మేధస్సుకు పదునుపెట్టి కొత్తకొత్త ఆవిష్కరణలు చేసే స్థాయికి ఎదుగవచ్చు.

**5. తెలుగు సాహిత్యం-అధ్యయనం-వ్యక్తిత్వ వికాసాభివృద్ధి.**

వ్యక్తుల వ్యక్తిత్వ వికాసం కోసం సాహిత్యాన్ని చదివితే చాలు.ఎన్నో విధాల వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందుతుంది.దీని కోసం సాహిత్యం లోతుల్లోకి వెళ్లవలసిన అవసరం లేదు. ఆయా తరగ తులకు నిర్ణయించిన తెలుగు పాఠ్యగ్రంథాలు శ్రద్ధతో చదివిన ఎంతో వికాసం కలుగుతుంది. భర్తృహరి  సుభాషితములలోని అనేక పద్యాలను ఉదాహరణలుగా పేర్కొనవచ్చును.

**ఆపదలందు ధైర్యగుణ, మంచిత సంపదలందు తాల్మియున్**

**భూపసభాంతరాళమున పుష్కలవాక్చతురత్వ, మాజి బా**

**హాపటు శక్తియున్, యశము నందనురక్తియు,విద్యయందు వాం**
**ఛాపరి వృద్ధియున్ ప్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.**

ఉత్తములకు ఏవి మంచి గుణాలో చెప్పే సాకుతో కవి అందరు ఏ ఏ గుణాలను అలవరచుకోవాలో చెప్పినాడు.ఈనాడు ఇలాంటి పద్యాలు విద్యార్థులకు బోధిస్తే చిన్న చిన్న కారణాలకే ఆత్మహత్యలు చేసుకునే వారుండరు.

సుభాషితములలోనిదే మరొక పద్యం.

**భూషలుఁ గావు మర్త్యులకు భూరిమయంగదతార హారముల్**
**భూషిత కేశ పాశ మృదు పుష్పసుగంధ జలాభిషేకముల్**
**భూషలు గావు,పూరుషుని భూషితుఁ జేయుఁ బవిత్రవాణి, వా**
**గ్భూషణమే సుభూషణము, భూషణముల్ నశియించు నన్నియున్.**

మనిషికి ఇతర ఆభరణాలేవి అలంకారం కాదని, అతని మాట తీరే అతనికి అలంకారమని అర్థం.

**6. అధ్యయనం ద్వారా గ్రహించిన విషయాలు.**

సాహిత్య అధ్యయనం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకశక్తి మరియు వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందుతాయి.మహాకవుల అనుభవాలు విన్నారుల భవిష్యత్ జీవితం సక్రమంగా,సమర్థవంతంగా తీర్చిదిద్దుకోవటానికి మార్గదర్శనం చేస్తాయి.విద్యార్థులలో నైతికవిలువలు పెంపొందడానికి సాహిత్య పఠనం దోహదపడుతుంది.

ఆయా కవుల ఊహా వర్ణనల ప్రభావం వలన విద్యార్థులలో సృజనాత్మకంగా ఆలోచించాలన్న భావన కలుగుతుంది.నీతి సంబంధ రచనలు చదవటం వలన ఆత్మస్థైర్యం పెంపొందుతుంది.

**ఉపయుక్త గ్రంథాలు:**

1. సాహితీ మంజీర.(డిగ్రీ మొదటి సంవత్సరం తెలుగు.)
2. శృంగారనైషధం.- శ్రీనాథుడు.
3. సంస్కృ తాంధ్ర చాటుమణిమాల